## ఎర్రోనికోటాలలో బోనాల సంబరం

**చేవెళ్ల, జూలై 18, ప్రభాతవార్త :** చేవెళ్ల మండలం ఎర్రోనికోటాల గ్రామంలో గురువారం రాత్రి భోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని పోచమ్మ దేవాలయం వద్ద ప్రజలు ప్రత్యేక పూజలు చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. పోచమ్మ తల్లి మహిమలతో ప్రజలందరూ సుఖశాంతులతో అయురారోగ్యాలతో ఉండాలని పూజలు చేశారు. గ్రామంలోని యువకులందరూ పోచమ్మ తల్లికి బోనం చేసి నైవేద్యం పెట్టి డప్పు వాయిద్యాలతో పూజలు చేశారు. గ్రామంలోని ప్రజలదరు బోనాల పండుగలో పాల్గొని అమ్మవారికి అభిషేకం చేశారు.


పోచమ్మ దేవాలయంలో పూజలు చేస్తున్న యువకులు




# రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
# వార్త


## నివాస ప్రాంతంలో సెల్ టవర్ వద్దంటూ నిరసన

**కీసర, జూలై18, ప్రభాతవార్త :** దమ్మాయిగూడ మున్సిపల్ చీర్యాల వార్డు పరిధిలోని సాయి కాలనీ, ఈడెన్ గార్డెన్, సాయినగర్ కాలనీ ప్రాంతాల్లో మొబైల్ టవర్ నిర్మాణానికి వ్యతిరేకంగా స్థానికులు శనివారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. అనంతరం స్థానిక ఎంపి ఈటల రాజేందర్, జిల్లా కలెక్టర్ మను చౌదరికి వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యంపై దీనివల్ల దీర్ఘకాలిక ప్రతికూల ప్రభావాలు ఉండొచ్చని అభిప్రాయపడు తున్నామన్నారు. నివాస ప్రాంతాల్లో టవర్ నిర్మాణం చేయడం వలన పిల్లలు, వృద్ధులు, గర్భిణీ స్త్రీలు ఎక్కువగా ఇబ్బందులు పడుతారన్నారు. హై కోర్టు నివాస ప్రాంతాల్లో టవర్ల నిర్మాణాన్ని నిలిపివేయాలని స్పష్టం చేసిన నేపథ్యంలో తమ కాలనీలో జరుగుతున్న మిగతా 2లో


కలెక్టరేట్ వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న కాలనీవాసులు


సీఎంకు ఆహ్వాన పత్రికను అందజేస్తున్న ఆలయ ధర్మకర్తలు

## శ్రీవారి ఉత్సవాలకు రండి

### సిఎంకు ఆహ్వాన పత్రిక అందసిన కొడంగల్ ఆలయ ధర్మకర్తలు

కొడంగల్, జులై 18 ప్రభాతవార్త : పేదల పెన్నిదిగా పేరుగాంచి రెండవ తిరుపతిగా వెలుగొందుతున్న కొడంగల్ శ్రీమహాలక్ష్మీ వేంకటేశ్వర స్వామి పవిత్రోత్సవాలు ఈనెల 19 నుంచి ప్రాంరంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో ఆలయ ఆలయ ధర్మకర్తలు నందారం శ్రీనివాస్, నందారం మధు, ఆలయ ఈఓ రాజేందర్‌రెడ్డిలు సీఎం రేవంత్‌రెడ్డిని కలిశారు. పవిత్రోత్సవాల ఆహ్వాన పత్రికను అందించారు. రెండు సంవత్సరాలకోసారి నిర్వహించే స్వామివారి పవిత్రోత్సవాలు నాలుగు రోజులపాటు వైభవంగా నిర్వహించనున్నట్లు సీఎంకు వివరించారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో మాదిరిగానే వైఖానస ఆగమశాస్త్రం ప్రకారం టీటీడీ అర్చక బృందం అధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమాలకు హజరుకావాలని వారు సీఎంను కోరారు.

## చర్చలతో సరికాదు
## పరిష్కారమే ముఖ్యం

### పథకాల అమలులో వ్యత్యాసం వద్దు
### వ్యవస్థపై విశ్వాసం కల్పించాల్సిన బాధ్యత అధికారులదే
### జిల్లాలోని బడుగుల కాలనీల్లో మౌలిక వసతులు లేవు
### పెండింగ్ సమస్యలపై స్పెషల్ డ్రైవ్ పెట్టండి
### అధికార యంత్రాంగానికి ఎంపి ఈటల ఆదేశం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 18, ప్రభాత వార్త:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలు సక్రమంగా అమలు చేయడం ద్వారా జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా నడిపించే బాధ్యత జిల్లా యంత్రాగంపై ఉందని మల్కాజ్‌గిరి పార్లమెంటు సభ్యుడు జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ దిశ కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్ అన్నారు. మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ దిశ సమావేశానికి మల్కాజ్‌గిరి పార్లమెంటు సభ్యుడు జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ దిశ కమిటీ ఈటల రాజేందర్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అర్హులైన పేదలకు చేరాలని అన్నారు. సమావేశాల్లో సమస్యలను చర్చించడానికే కాకుండా పరిష్కరించడానికి సమావేశమవ్వాలని అన్నారు. జిల్లాలోని అన్ని శాఖల ద్వారా కేంద్ర రాష్ట్ర పథకాల అమలును, పురోగతిని సమీక్షించారు. జిల్లాలో సంక్షేమ శాఖల వారిగా నిర్వహిస్తున్న పథకాల లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలన్నారు. అధికారులు చేసే పనుల ద్వారా వ్యవస్థపై ప్రజలకు విశ్వాసం కల్పించాలన్నారు. పరిష్కారానికి నోచుకోని సమస్యలపై ప్రత్యేక దృష్టిసారించి పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అనే వ్యతాస్యం చూపకుండా ప్రజలకు సత్ఫలితాలు చేకూరేలా చూడాలన్నారు. జిల్లాలోని జవహర్‌నగర్, బాలాజీ నగర్‌లలోని డబుల్ బెడ్రూం ఇండ్ల సముదాయాల్లో నివసించే వారికి త్రాగునీరు, విద్యుత్తు, రోడ్లు, రవాణా, డ్రైనేజీ వంటి మౌలిక వసతుల కొరత ఉందని, అక్కడ నివాసం ఉండే చాలా ఇబ్బందులు పడుతున్నారని వాటిని పరిస్కరించాలని జిల్లా కలెక్టర్ దృష్టికి తెచ్చారు. డబుల్ బెడ్రూం ఇండ్ల వద్ద

అంగన్‌వాడీ కేంద్రం, వైద్య సదుపాయం కల్పించాలని అన్నారు. డీఆర్డీఏ ఇంచార్జీ పీడీ కాంతమ్మ మాట్లాడుతూ జిల్లా గ్రామీణ ఉపాధి హామీ చట్టం పథకం ద్వారా జిల్లాలో గ్రామీణ పేదలకు 17 వేల 911 జాబ్‌కార్డులు అందించి 19 వేల 322 మందికి 10.89 లక్షల వేతనాలు అందించామని


జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న కమిటీ చైర్మన్ ఎంపీ ఈటల రాజేందర్

సమావేశంలో తెలిపారు. దీన్‌దయాల్ అంత్యోదయ యోజన జాతీయ గ్రామీణ జీవనోపాధుల మిషన్ కింద 2025,26 ఆర్థిక సంవత్సరానికిగాను జిల్లాలో మొత్తం 3498 ఎస్‌హెచ్‌జీ గ్రూపుల ద్వారా 821 యూనిట్లకు 4930.79 కోట్ల లక్ష్యం కాగా జూలై 2025 నాటికి 618 యూనిట్లకుగాను 38.85 కోట్లతో 75.27 శాతం లక్ష్యాన్ని సాధించినట్లు తెలిపారు. దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్యయోజన క్రింద జిల్లాలో ఇప్పటివరకు 2,598 మంది అభ్యర్థులకు వివిధ కోర్సులలో శిక్షణ అందించి 1804 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందిన్నారు. జాతీయ సామాజిక సహాయ పథకం కింద వృద్ధాప్య, వితంతు, వికలాంగుల వంటి 11 కేటగిరిలకు గాను కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రతినెల 1,42,873 మందికిగాను 34,43,43,184 ఫింఛన్లు అందించడం జరుగుతుందని అన్నారు. జాతీయ పట్టణ జీవనోపాధ మిషన్ మిగతా 2లో

## కొత్తకుంటకు కొత్త హంగులు

### మొదటి విడతలో రూ.21 లక్షలతో చెరువు అభివృద్ధి
### మినీ ట్యాంక్ బండ్ తరహాలో
### ఆధునికీకరణకు రూ.3 కోట్లతో ప్రతిపాదనలు
### కంచెలను వేయించి చెరువు రక్షణ
### ప్రజలు సేదతీరటానికి పచ్చదనం, విద్యుత్ వెలుగులు
### పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి వెల్లడి
### పలు గ్రామాలలో సిసి రోడ్లకు ప్రారంభోత్సవం

**పరిగి, జులై 18, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన నాటినుండి, ప్రజా పాలనలో గ్రామాలు, పల్లెల్లో అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయని పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం, పరిగి మండలం సయ్యద్ మల్కాపూర్, రాఘవ పూర్, జాఫర్ పల్లి గ్రామాలలో నూతనంగా నిర్మించిన సిసి రోడ్లను స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి వికారాబాద్ డిసిసి అధ్యక్షులు, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ప్రారంభించారు. మల్కాపూర్ గ్రామంలో రూ.10 లక్షలు, రాఘవపూర్ గ్రామంలో రూ.18లక్షలు,జాఫర్ పల్లి గ్రామంలో రూ.22 లక్షలతో సిసి రోడ్లను నిర్మించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే టిఆర్ ఆర్ మాట్లాడుతూ... గ్రామాలలో సిసి రోడ్లను 20 లక్షల నుండి 50 లక్షల వరకు ఇప్పటికే వేయడం జరిగిందని, అవసరం ఉన్నచోట మరిన్ని రోడ్లను మంజూరు చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రతి గ్రామంలో హైమాస్ట్ లైట్లను ఏర్పాటు చేశామన్నారు. ప్రభుత్వం వచ్చిన తర్వాత రూ.10 లక్షల వరకు ఆరోగ్య శ్రీ, మహిళలకు ఉచిత బస్సు,500 కే గ్యాస్ సిలిండర్, సన్న బియ్యం,200 యూనిట్ల ఉచిత కరెంటు, రైతు భరోసా, భూమి లేని వారికి రాజీవ్ ఆత్మీయ భరోసా, రైతు రుణమాఫీ చేశామని, పరిగి నియోజక వర్గం లో 5143 మందికి రేషన్ కార్డులను అందిస్తామని తెలిపారు.. 3500 ఇందిరమ్మ ఇళ్లను ఇప్పటికే ప్రతి నియోజకవర్గంలో నిర్మాణ దశల్లో ఉన్నాయని, మరో విడతలో 3500 ఇండ్లను మంజూరు చేస్తామని పేర్కొన్నారు. ప్రధాన రహదారులైన పరిగి నుండి షాద్‌నగర్ పట్టణానికి ఫోర్ లైన్ రోడ్డు నిర్మాణం, పరిగి నుండి జిల్లా కేంద్రం వికారాబాద్ పట్టణానికి ఫోర్ లైన్ రోడ్లను నిర్మిస్తామని తెలియజేశారు.. పరిగి పట్టణంలోని కొత్త కుంట చెరువును మొదటి విడతలో రూ.21 లక్షలతో కొత్తకుంట అభివృద్ధి పనులు చేపట్టామన్నారు.. ప్రస్తుతం కట్ట వెడల్పు పనులు జరుగుతున్నాయని, కుంటను మినీ బ్యాంక్ బండ్ తరహాలో ఆధునీకరించేలా రూ.3 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామన్నారు. ఎఫ్టీఎల్ పరిధిలో 29 ఎకరాలకు కంచెలను వేయించి చెరువు ను రక్షిస్తామని, పట్టణ ప్రజలు సేదతీరేలా విద్యుత్ కాంతులతో పచ్చదనం వెల్లువిరిసేలా కొత్త హంగులతో కుంటను ఆధునీకరిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమాలలో పరిగి మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాం రెడ్డి, సీనియర్ నాయకులు హనుమంతు ముదిరాజ్, లాల్ కృష్ణ ప్రసాద్, ఎ.కృష్ణ, పలువురు నాయకులు, అధికారులు పాల్గొన్నారు.


అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

### పేద విద్యార్థులకు
## డిజిటల్ లెర్నింగ్

### విద్యార్థుల కలల సాకారానికి కృషి
### జగతి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు దుర్గా కళ్యాణి



ప్రభుత్వ పాఠశాలలో నూతనంగా నిర్మించిన షెడ్డును ప్రారంభించిన అనంతరం ఉపాధ్యాయులతో సమావేశమైన ఫౌండేషన్ సభ్యులు


**మేడ్చల్, జూలై 18, ప్రభాతవార్త :** పేద విద్యార్థులు చదువే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా వసతులు కల్పించే లక్ష్యంగా తమ వంతు కృషి చేస్తున్నామని జగతి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు దుర్గా కళ్యాణి అన్నారు. జగతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్నన ప్రధాన విద్యా కార్యక్రమం విద్య మిత్రలో భాగంగా ఎల్లంపేట్ మున్సిపల్ పరిధిలోని శ్రీరంగవరం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్మించిన పత్యేక తరగతి షెడ్ విద్య వేదికను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల కలలకు ఆవిష్కరణ కోసం, ప్రతి విద్యార్థికి ప్రామాణిక విద్యా వసతులు లభించాలనే ఉద్దేశ్యంతోనె పాఠశాలలో విద్యా వేదికను నెలకొల్పామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యా మౌలిక సదుపాయాలను మెరుగుపర్చడానికి భాగ స్వామ్య మౌతున్నామని అన్నారు. గత కొద్ది సంవత్సరాలుగా వందకు పైగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, డిజిటల్ లాబ్స్, లైబ్రరీలు, షెడ్ల నిర్మాణం మిగతా 2లో


కండ్లకోయలో పార్టీ శ్రేణులతో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు

### స్థానిక ఎన్నికలను
## సవాల్‌గా తీసుకోండి

### అక్కడ గెలిగిస్తేనే రాష్టంలో అధికార పగ్గాలు
### అప్పుడే ప్రజల్లో పార్టీపై నమ్మకం వస్తుంది
### బిజెపి శ్రేణులకు పార్టీ చీఫ్ దిశానిర్దేశం

**మేడ్చల్, జూలై 18. ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీని బలోపేతం చేసి, బీజేపీ నేతృత్వంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు కృషి చేయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు పిలుపునిచ్చారు. మెదక్ జిల్లా పర్యటనకు వెళుతున్న రామచందర్ రావు మార్గమధ్యంలో గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధి కండ్లకోయలో గల శుభం హోటల్‌లో బీజేపీ జిల్లా అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్, రాష్ట్ర నాయకుడు పట్లోల్ల విక్రమ్ రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ కార్యకర్తలతో సమావే శమయ్యారు. ఈ సందర్భంగా ఆయనను పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికి సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మేడ్చల్ నియోజకవర్గంలోని అన్ని కార్పొరే టర్లు, కౌన్సిలర్ల స్థానాలను గెలుపొంది రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటుకు అంకురార్పణ చేద్దామని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. స్థానిక ఎన్నికల్లో విజయం సాధించడం ద్వారా ప్రజల్లో పార్టీ పట్ల నమ్మకాన్ని మరింత పెంచవచ్చని ఆయన స్పష్టం చేశారు. పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు అందరూ కలిసికట్టుగా పనిచే యాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపల్ బీజేపీ అధ్యక్షురాలు శైలజ హరినాథ్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు సముద్రాల హంసరాణి కృష్ణ గౌడ్, దొడ్ల మల్లికార్జున్ ముదిరాజ్, గుండ్ల పోచంపల్లి అధ్యక్షులు కావేరీ శ్రీధర్, సీనియర్ నాయకులు తిరుమల్ రెడ్డి, అమరం మోహన్ రెడ్డి తదితరులు



## అన్ని రంగాల్లో ఆసరా

### మహిళా సాధికారతే ప్రభుత్వ ధ్యేయం
### జీరో వడ్డీతో రూ.8.58 కోట్ల రుణాలు
### ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి
### మహిళా శక్తి సంబరాల్లో కాంగ్రెస్ ప్రముఖులు వెల్లడి

**కొడంగల్, జులై 18 ప్రభాతవార్త :** మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యమని, అందులో భాగంగా కొడంగల్ నియోజకవర్గంలోని 3206 స్వయం సహాయక సంఘాలకు రూ.8 కోట్ల 58 లక్షలు వడ్డీ లేని రుణాలను మంజూరీ చేసినట్లు జిల్లా గ్రంధాలయ సంస్థ ఛైర్మన్ శేరి రాజేష్‌రెడ్డి, కడా ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డి చెప్పారు. ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా శుక్రవారం పట్టణంలోని కడా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మహిళా సంఘాలకు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం మహిళలను అన్ని రంగాల్లోను అభివృద్ధి పథం వైపు ముందుకు నడిపిస్తుందన్నారు. మహిళా సాధికారతే లక్ష్యంగా పని చేస్తున్నట్లు వివరించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, వడ్డీలేని రుణాలు, రేషన్‌కార్డులు, పింఛన్‌లు, ఉచిత కరెంట్, రూ.500లకే గ్యాస్ సిలెండర్‌లు తదితర పథకాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్‌రెడ్డి అద్వర్యంలో మరిన్ని పథకాలను ప్రవేశపెట్టి మహిళలకు అన్ని రంగాల్లో అసరాగా నిలుస్తుందన్నారు. అంతకుముందు మహిళా సంఘాల మహిళలు బోనాల ఉత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో డిఈఆర్‌డీఓ శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మేన్ అంబయ్యగౌడ్, పీఏసీఎస్ అద్యక్షులు కట్కం శివకుమార్‌గుప్త, కాంగ్రేస్ మండల పార్టీ అద్యక్షులు నందారం ప్రశాంత్, మహిళా సంఘాల ఇంచార్జ్ నరసింహ, ఏపీఎం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో పాలీహౌస్‌ల పునరుద్ధరణ

### పుట్టగొడుగుల సాగుకు ప్రోత్సాహం
### సబ్సిడీలపై అవగాహన పెంచుకోండి
### చెరువులపై దళారీల హవాకు అడ్డుకట్ట వేయండి
### అధికారులకు ఎంపి విశ్వేశ్వర్ రెడ్డి ఆదేశం

**రంగారెడ్డి అర్బన్, జూలై18, ప్రభాతవార్త:** దిశ అంటే ఒక మార్గం, అభివృద్ధి అని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అమలయ్యేలా జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేయాలని చేవెళ్ల పార్లమెంటు సభ్యులు, దిశ ఛైర్మన్ కొండా విశ్వేశ్వర్ రెడ్డి సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్య, వైద్యం, గ్రామీణ నీటి సరఫరా, వ్యవసాయం, గ్రామీణ అభివృద్ధి, బ్యాంకర్లు, పంచాయితీ రాజ్, శిశు సంక్షేమం, పౌర సరఫరాలు, పరిశ్రమలు, పశు సంవర్ధక శాఖ, మిషన్ భగీరథ, రూరల్ వాటర్ సప్లై, జాతీయ రహదారులు, గృహ నిర్మాణ శాఖ, మార్కెటింగ్, అటవీ, ఇరిగేషన్, ఆర్‌అండ్ బి, మున్సిపల్ శాఖల అధికారులతో చేపట్టిన పనులు, పథకాలు అమలుపై జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డితో కలిసి ఎంపీ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలు, వాటి ప్రయోజనాలు, ఎంత సబ్సిడీ అందుతుందనేది ఎప్పటికప్పుడు సంబంధిత శాఖల అధికారులు తెలుసుకోవాలని, ప్రభుత్వ పథకాలపై గ్రామాలు, మండల, పట్టణ కేంద్రాల్లో సభల ద్వారా అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాలో మష్రుమ్ (పుట్టగొడుగుల) పంట సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని, అదే విధంగా గాలివానకు జిల్లాలో ధ్వంసమైన జిల్లాలో పాలీహౌస్ల పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులకు తెలిపారు. అంగన్వాడీలు, పాఠశాలల్లో పోషక విలువలు కలిగిన ఆహారం అందించాలని, గుడ్డుతో పాటు సోయామిల్క్ అందించేలా చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారికి ఎంపీ సూచించారు. ముఖ్యంగా జిల్లాలోని చెరువుల్లో ఆంధ్రా, ఇతర రాష్ట్రాల నుంచి దళారీలు వచ్చి సొసైటీలను లీజుకు తీసుకుని చేపలు పట్టడంతో దళారులకు లాభం చేకూరుతుందని అన్నారు. జిల్లాలోని మత్స్యకారులకు చేపలు పట్టే విధానంపై పూర్తి స్థాయిలో శిక్షణ ఇప్పించి కావాల్సిన వలలను కూడా అందజేయాలని, తద్వారా స్థానిక మత్స్యకారులకు ఆర్థికంగా ప్రయోజనం కలుగుతుందని ఎంపీ సంబంధిత శాఖ అధికారికి సూచించారు. జిల్లాలో ఇదివరకే నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్ల కేటాయింపులో స్థానికులకే మొదటి ప్రాధాన్యత ఇచ్చేలా హౌసింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలని, చేవెళ్ల పార్లమెంటు పరిధిలోని డబుల్ ఇండ్లకు సంబంధించిన వివరాలను అందజేయాలన్నారు. బ్యాంకు రుణాల విషయంలో చాలా ఫిర్యాదులు వస్తున్నాయని, జిల్లాలో కేటాయించిన లక్ష్యానికి అనుగుణంగా అన్ని రంగాలకు విరివిగా రుణాలను అందించాలని ఎంపీ బ్యాంకర్లను ఆదేశించారు. ముద్ర, విశ్వకర్మ పథకాలతో పాటు చిరు వ్యాపారస్తులు ఆర్థికంగా అభివృద్ధికి చెందేందుకు దరఖాస్తు చేసుకున్న వారికి సత్వరమే రుణాలు అందేలా చొరవ తీసుకోవాలని ఎంపీ ఆదేశించారు. జిల్లాలో అసంపూర్తిగా ఉన్న ప్రధాన, ఇతర రహదారులను పూర్తి చేయాలని, చిన్న చిన్న మరమ్మతులు ఉంటే వెంటనే చేపట్టాలని ఎంపీ సంబంధిత శాఖల అధికారులకు తెలిపారు. అనంతరం చేవెళ్ల, రాజేంద్రనగర్ ప్రాంత రైతుల కోసం మిల్క్ సెంటర్ ఏర్పాటు చేయాలని దిశ కమిటీ సభ్యులు ఎంపీకి విన్నవించారు. జిల్లాలోని ఆయా ఆసుపత్రుల్లో పశు సంవర్ధక శాఖ అధికారులు అందుబాటులో ఉండడం లేదని దిశా కమిటీ సభ్యులు కలెక్టర్ దృష్టికి తేగా, ఆయన స్పందిస్తూ గోపాల మిత్ర పథకంలో భాగంగా అధికారులు నిరంతరం అందుబాటులో ఉండి పశువులకు సత్వరమే వైద్య సేవలు, సలహాలు మిగతా 2లో


దిశ సమావేశంలో మాట్లాడుతూన్న కొండా విశ్వేశ్వర్ రెడ్డి


చెక్కులు పంపిణీ చేస్తున్న విప్ మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

## మహిళలకు బీమాతో ధీమా

### ప్రమాదవశాత్తు మరణించిన వారి కుటుంబాలకు రూ.10 లక్షల సాయం
### చీఫ్ విప్ మహేందర్‌రెడ్డి వెల్లడి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, జూలై 18, ప్రభాతవార్త :** ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళలు సామాజికాభివృద్ధి సాధిస్తారని ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి, శాసనసభ్యుడు బుయ్యాని మనోహర్‌రెడ్డి అన్నారు. మహిళా వికాసానికి సీఎం రేవంతర్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని గుర్తు చేశారు. శుక్రవారం తాండూరులో నియోజక వర్గానికి చెందిన 3593 స్వయం సహాయక సంఘాల మహిళలకు రూ.14.79 కోట్ల ఆర్థిక సహాయం చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారిరువురూ మాట్లాడుతూ మహిళలు వ్యాపార రంగంలో కూడా రాణించాలని పిలుపునిచ్చారు. వారి అభ్యున్నతికి, సంక్షేమానికి పెద్ద పీట వేశామని తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. మహిళను చైతన్యవతులను చేస్తూ వివిధ ఉపాధి కార్యక్రమాలపై శిక్షణను ఇస్తున్నామని గుర్తు చేశారు. వాటి ద్వారా ఆర్థికంగా ఎదిగేలాచొరవ తీసుకున్నామని మిగతా 2లో

# కంటోన్మెంట్ బోర్డుకు స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డు

**కంటోన్మెంట్, జూలై 18 ప్రభాతవార్త:**
సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డుకు పరిసరాలు, పరిశుభ్రత, స్వచ్ఛ సర్వేక్షన్ పురస్కారం అవార్డు దక్కింది. గురువారం న్యూ ఢిల్లీలోని విగ్యాన్ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర పట్టణాభివృద్ధి, హౌజింగ్ శాఖల మంత్రి మనోహర్ లాల్ కట్టర్ చేతుల మీదుగా సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు సిఈఓ మధుకర్ నాయక్‌కు అవార్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సిఈఓ పల్లవి విజయ్ వన్ష్, బోర్డు నామినేటెడ్ మెంబర్ బానుక నర్మధ మల్లికార్జున్, హెల్త్ సూపరిండెంట్ ఎం.దేవేందర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఈఓ మధుకర్ నాయక్ విలేకర్లతో మాటాడుతూ కంటోన్మెంట్ బోర్డు సిబ్బంది, స్థానిక నేతలు, కాలనీలు, బస్తీల సంక్షేమ సంఘాలు, ప్రతినిధుల సహకారంతో సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్, శానిటేషన్ విభాగాల్లో చేపట్టిన వినూత్న కార్యక్రమాల వల్ల అవార్డు దక్కిందన్నారు. దేశ వ్యాప్తంగా 824 యూ.ఎల్.బి.లకు గాను సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు కు 11వ ర్యాంక్ వచ్చిందన్నారు. అదే విధంగా తెలంగాణ రాష్ట్రం లో 2వ ర్యాంక్ సాధించుకున్నామన్నారు.

## రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు

**ట్రాఫిక్ -2 అడిషనల్ డిప్యూటి కమిషనర్ ఆఫ్ పోలీస్ రాములు**

**ముషీరాబాద్, జూలై 18, ప్రభాతవార్త:**
రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ట్రాఫిక్-2 అడిషనల్ డిప్యూటి కమీషనర్ ఆఫ్ పోలీస్ డి.రాములు తెలిపారు. శుక్రవారం ఆయన సెంట్రల్‌జోన్ ఏసీపీ ఎస్.మోహన్‌కుమార్, గాంధీనగర్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ సీఐ పి.వెంకటలక్ష్మి మరియు ట్రాఫిక్ ఇంజనీరింగ్ సెల్ టీమ్‌తో కలసి సీజీవో టవర్స్ వద్ద కొత్తగా ఏర్పాటుచేసిన బొల్లార్డ్స్ వద్ద వాహనాల రాకపోకలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ట్రాఫిక్ అధికంగా ఉండే ప్రాంతాలలో వాహనదారులకు ఇబ్బందులు కలుగకుండా, ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. నూతనంగా ఏర్పాటుచేసిన బొల్లార్డ్స్ వల్ల ట్రాఫిక్ జామ్ కాకుండా, వాహనాలు సజావుగా ముందుకు వెళ్లే అవకాశం ఉంటుందని తెలిపారు.

## చర్చలతో సరకాదు పరిష్కారమే ముఖ్యం

(మొదటి పేజీ తరువాయి)

కింద మెప్మా ద్వారా పట్టణపేదలకు పేదరికం తగ్గించేందుకు వీధి వ్యాపారాల పథకంలో 3273 మందికి ఉపాధి కల్పించడం జరిగిందని అన్నారు. సమగ్ర శిక్షా అభియాన్ పథకం కింద జిల్లాలో 507 ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలలో 87 వేల 54 మంది విద్యార్థులు చదువుతున్నారని వీరికి మధ్యాహ్న భోజనం, యూనిఫాం జరుగుతుందని డీఈవో తెలిపారు. ప్రజాప్రతినిధుల సలహాలు, సూచనలు తప్పక పరిగణిస్తూ సమస్యలను పరిష్కరిస్తామని జిల్లాను అభివృద్ధి దిశలో ముందుకు తీసుకెళతామని జిల్లా కలెక్టరు మనుచౌదరి తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, ఉప్పల్‌ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తదితరులతో పాటు ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు డిజిటల్ లెర్నింగ్

(మొదటి పేజీ తరువాయి)

చేపట్టామని తెలిపారు. 50 వేల పైగా బాలికలకు సర్వికల్ క్యాన్సర్‌పై అవగాహన కల్పించామని, పోషకాహార లోపాలు ఉన్న ప్రాంతాల్లో పిల్లలకు పోషకాహారం పంపిణీ చేశామని, 5 వేలకు పైగా మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ అందించామని తెలిపారు. పాఠశాలల్లో మౌలిక వసతులు, విద్యా సామాగ్రి, డిజిటల్ లెర్నింగ్‌తో పాటు బాలికల విద్యను ప్రోత్సహించే కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జగతి ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు అబూ బకర్, జాయింట్ సెక్రటరీ రామచంద్ర మూర్తి, ఎగ్జిక్యూటివ్ భోర్డు సభ్యుడు రత్న రాజా, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్, ఉపాధ్యాయులు అనంతరెడ్డి, కేశవ నారాయణ, శ్రీనివాస్, శ్రీనివాసరెడ్డి, తిరుపతి రెడ్డి, లక్ష్మిదేవి, అరుణశ్రీ, జ్యోత్స్నా, సునీత, స్వర్ణ లత, తల్లి దండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళలకు బీమాతో ధీమా

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాలకు చెందిన గ్రూపులకు రూ.7.78 కోట్ల వడ్డీలేని రుణాలను మహిళల ఖాతాల్లో జమ చేస్తున్నట్లు వెల్లడించారు. వికారాబాద్ జిల్లాలో 11,002 సంఘాలకు రూ.32 కోట్లు జమ చేస్తున్నట్లు విప్ మహేందర్ తెలిపారు. సంఘాల మహిళలు ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.10 లక్షల రుణమాఫీని అందజేస్తున్నట్లు చెప్పారు. జనాభాలో అర్ధభాగమైన మహిళను సాధికారిత సాధించేలా ప్రభుత్వం తోడ్పడుతుందని తెలిపారు. సీఎం రేవంత్ మహిళలకు ఇచ్చిన హామీలను దశల వారీగా నెరవేర్చుతున్నారని ఎమ్మెల్యే మనోహర్ అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500 గ్యాస్ పథకం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం అందజేస్తున్నట్లు వివరించారు. పెట్రోలు బంకులను సంపన్నలే నిర్వహించేవారని, ఇప్పుడు మహిళలకూ అవకాశం కల్పించామని తెలిపారు.

వారి ధాన్యం కొనుగోలు కేంద్రాల బాధ్యత, రైస్ మిల్లుల నిర్వహణ, శిల్ప కళా వేదికలో షాపుల ఏర్పాటు, సోలార్, మహిళా శక్తి క్యాంటీన్లు తదితర బాధ్యతలు మహిళలకే కల్పించామని వివరించారు. అమ్మ ఆదర్శ కమిటీలలో వారికీ ప్రాధాన్యత ఇచ్చామని తెలిపారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ విక్రమసింహారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్‌రెడ్డి, మాజీ ఎంపీపీ కరుణ, మాజీ జడ్పీటీసీ ధారాసింగ్, మాజీ కౌన్సిలర్లు, మాజీ సర్పంచ్‌లు, ఆర్పీలు, సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో పాలీ హౌస్‌ల పునరుద్ధరణ

(మొదటి పేజీ తరువాయి)

అందించాలని కలెక్టర్ ఆదేశించారు. దిశ సమావేశంలో పాల్గొన్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి తమ నియోజకవర్గాల్లోని సమస్యలను ఎంపీ, కలెక్టర్ దృష్టికి తెచ్చారు. దిశ సమావేశంలో ఎమ్మెల్యేలు కాలె యాదయ్య, కసిరెడ్డి నారాయణరెడ్డి, జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్, డీఆర్డీఓ శ్రీలత, డీపీఓ సురేష్ మోహన్, జెడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి ఉష, ఉద్యానవన శాఖ అధికారి సురేష్, తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## సెల్ టవర్ వద్దంటూ నిరసన

(మొదటి పేజీ తరువాయి)

సెల్ టవర్‌ని నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సాయికాలనీ అధ్యక్షులు యాసిన్ షరీఫ్, ఈడెన్ గార్డెన్ అధ్యక్షులు బాల్‌రెడ్డి, ఉపాధ్యక్షులు లజరీస్, ప్రధాన కార్యదర్శి మనోహర్, సహ కార్యదర్శి పార్థసారధి, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు సమన్వయంతో పనిచేయాలి
## కార్పొరేటర్ పావనీ వినయకుమార్

**చిక్కడపల్లి, జూలై 18 ప్రభాతవార్త:** గాంధీనగర్ డివిజన్ లో ఆదివారం జరగనున్న ఆషాడం బోనాల జాతర సందర్భంగా అధికారులు సమన్వయంతో సహరించాలని స్థానిక కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్ అన్నారు. శుక్రవారం రాష్ట్ర పండుగ ఏర్పాట్లపై స్థానిక కార్పొరేటర్ అధ్యక్షతన శ్రీ నల్ల పోచమ్మ మరియు ఉప్పలమ్మ తల్లి దేవాలయం వద్ద జిహెచ్ఎంసి లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్, జలమండలి, ఎలక్ట్రికల్‌తో పాటు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో బోనాల పండుగ సమన్వయ సమీక్షా సమావేశం నిర్వహించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ అధికారులు సమన్వయంతో సహరించాలని కోరారు

# ప్రజల సమస్యలను పట్టించుకోని మున్సిపల్ అధికారులు

**- పక్షపాత ధోరణి వీడాలంటూ బిఆర్ఎస్ నేతలు ఆందోళన**



మణికొండ మున్సిపల్ మేనేజర్ శ్రీధర్‌కు వినతిపత్రం ఇస్తున్న బిఆర్ఎస్ నాయకుల దృశ్యం.

**నార్సింగి, జూలై 18 ప్రభాతవార్త :** మణికొండ మున్సిపల్ అధికారులు ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదని బిఆర్ఎస్ నాయకులు మున్సిపల్ కార్యాలయం ముందు ఆందోళన చేశారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంను ముట్టడించి అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు రాజకీయాలు చేయరాదని, ఏకపక్ష ధోరణి వీడి ప్రజల పక్షాన పని చేయాలని పెద్దపెట్టున నినదించారు. ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ మేనేజర్ శ్రీధర్‌కు వినతిపత్రంను అందజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ మాట్లాడుతూ పాత పాలకవర్గం చెప్పిన రీతిలోనే కమీషనర్ పనులు చేయిస్తున్నారని, ప్రజల సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించడం లేదన్నారు. ప్రజల సొమ్ముతో జీతాలు పొందుతూ రాజకీయాలకు అతీతంగా విధులు నిర్వహించాల్సింది పోయి పక్షపాత ధోరణితో పని చేయడం సిగ్గుచేటన్నారు. కమీషనర్‌కు రాజకీయం చేయాలన్న అభిలాష ఉంటే ఉద్యోగానికి రాజీనామా చేసి మణికొండ మున్సిపాలిటీలో పోటీ చేయాలని డిమాండ్ చేశారు. పుప్పాలగూడలో అంబేద్కర్ భవన్‌ను నిర్మించాలని అనేకమార్లు కమీషనర్‌ను కోరినా స్పందించడం లేదని, స్మశాన వాటిక దారిని ఇపిఎల్ సంస్థ ఆక్రమించుకొని ఆర్ఎంసి ప్లాంట్‌ను నిర్వహిస్తున్నా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవమరిస్తున్నారని ఆరోపించారు. స్పెషల్ ఆఫీసర్ అందుబాటులో ఉండడం లేదని, స్థానిక కమీషనర్ పని చేయడం లేదని, ప్రజల సమస్యలు ఎలా పరిష్కారం అవుతాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీధి కుక్కలకు షెల్టర్‌హోం నిర్మించకపోవడం విచారకరమని, రహదారులకు మరమ్మత్తు చేయాలని, ట్రాఫిక్ సమస్యను పట్టించుకోవడం లేదని, డ్రైనేజి వ్యవస్థ అస్తవ్యస్థంగా మారిందని ఆరోపించారు. ప్రజల సమస్యలపై స్పందించకపోతే జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని, మున్సిపల్ కార్యాలయం ముందు ప్రజలందరిని కలుపుకొని ధర్నాలు చేస్తామని సీతారాం హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మణ్‌రావ్ అండె, ఉపేంద్రనాథ్‌రెడ్డి, ధన్‌రాజ్, సుమ నళిని తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల్లో వికలాంగులకు నామినేటెడ్ సభ్యులుగా ప్రాతినిధ్యం కల్పించాలి

**-మంత్రిని కలిసిన స్థానిక సంస్థల ప్రాతినిధ్య సాధన కమిటీ**

**చిక్కడపల్లి, జూలై 18 ప్రభాతవార్త:** త్వరలో రాష్ట్రంలో జరగబోయే స్థానిక సంస్థల్లో వికలాంగులకు నామినేటెడ్ సభ్యులుగా ప్రాతినిధ్యం కల్పించాలని కోరుతూ శుక్రవారం వికలాంగుల స్థానిక సంస్థల ప్రాతినిధ్య సాధన కమిటీ ప్రతినిధి బృందం రాష్ట్ర వికలాంగుల సంక్షేమ మంత్రి ఎ.లక్ష్మణ్‌కుమార్, వికలాంగుల కార్పొరేషన్ ముత్తినేని వీరయ్యవర్మలను కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. కార్యక్రమంలో సాధన కమిటి చైర్మన్ ఎం.డి. షఫీ అహ్మద్, వైస్ చైర్మన్ దైనంపల్లి మల్లికార్జున్, సాధన కమిటీ సలహాదారులు తుడుం రాజేందర్, రాష్ట్ర నాయకులు సబరిచాల్లా, మన్నే పోచయ్య, యం వెంకటేష్, శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. నోటిఫికేషన్ రాకముందే సిఎం రేవంత్‌రెడ్డిని ఒప్పించాలని, స్థానిక సంస్థల నోటిఫికేషన్‌కు ఎన్నికల ప్రక్రియ జోరందుకున్న తరుణంలో వికలాంగులు అడుగుతున్నవి ప్రత్యేక రిజర్వేషన్‌లు కావని, ప్రభుత్వంపై ఏలాంటి ఆర్థికభారం పడదని, వికలాంగులకు ఈ ఎన్నికలలోనే ప్రాతినిధ్యం కల్పించే విధంగా సిఎం దృష్టికి తీసుకువెళ్ళాలని విజ్ఞప్తి చేశారు. జాతీయ కాంగ్రెసుపార్టీ సైతం మ్యానిఫెస్టోలో హామి ఇచ్చినందున స్థానిక సంస్థల్లో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పిస్తే రాష్ట్ర ప్రభుత్వాన్ని రాహుల్‌గాంధీ సైతం అభినందిస్తారని ఎండి.షఫీ, దైనంపల్లి మల్లికార్జున్ తెలిపారు. గ్రామ, పట్టణ స్థానిక సంస్థలలో వికలాంగులకు రాజ్యాంగబద్ధంగా నామినేటెడ్ సభ్యులుగా ప్రాతినిధ్యం కల్పించాల్సిన అవసరాన్ని నేతలకు వివరించారు. రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, తమిళనాడు వంటి రాష్ట్రాల్లో ఇప్పటికే వికలాంగుల ప్రాతినిధ్యం ఏర్పాటు చేయబడి, స్ఫూర్తిదాయకంగా మారిందన్నారు. కార్యక్రమంలో సాధన కమిటీ సలహాదారులు తుడుం రాజేందర్, రాష్ట్ర నాయకులు సబరిచాల్లా, మన్నే పోచయ్య, యం వెంకటేష్, శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి కార్యక్రమాలు



గాయిత్రినగర్‌లో డివైడర్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్.


**యూసుఫ్‌గూడ, జూలై 18, ప్రభాతవార్త :**
ప్రజా అవసరాలను దృష్టిలో పెట్టుకుని అవసరమయ్యే విధంగా ఎప్పటికప్పుడు అభివృద్ధి పనులను పూర్తి చేయటం జరుగుతుందని అల్లాపూర్ కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్ అన్నారు. శుక్రవారం డివిజన్ పరిధిలోని గాయిత్రి నగర్ ఇండోర్ సెటిల్ కోర్టు అభివృద్ధి కొరకు రూ.30 లక్షల వ్యయంతో నూతన బోర్‌వెల్ ఏర్పాటు, ఆఫీస్ గది, డ్రస్ చేంజింగ్ గది నిర్మాణం ఇండోర్ సెటిల్ కోర్టు పైకప్పు మరమ్మతు పనులు అదేవిధంగా రూ.36 లక్షల వ్యయంతో గాయిత్రినగర్ 60 ఫీట్ల రోడ్డులో సెంటర్ డివైడర్ నిర్మాణంతో పాటు సుందరీకరణ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇప్పటికే డివిజన్ పరిధిలో కోట్లాది రూపాయల వ్యయంతో స్థానిక శాసనసభ్యులు మాదవరం కృష్ణారావు సహాయ సహకారాలతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని పెండింగ్‌లో ఉన్న పనులును కూడా త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ గౌసుద్దీన్, ఏఈ రంజిత్, వర్క్ ఇన్స్పెక్టర్ వినాయకరావు, కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కృష్ణారావు, లక్షణగుప్తా, కాశినాథ్ చారి, సంజీవరెడ్డి, జితేంద్ర, సూరిబాబు, శ్రీనివాస్‌రెడ్డి, బిక్షపతి, రాములు, జాహేద్ షరీఫ్, వివేకానంద్ అధ్యక్షులు బొల్లు శ్రీనివాసరావు, శివ తదితరులు పాల్గొన్నారు.

# జలమండలిలో ఓటీ కంపెన్సేషన్ నిలుపుదల చేయలేదు

**: కంగర్ యూనియన్ అధ్యక్షుడు మొగుళ్ల రాజిరెడ్డి**

**హైదరాబాద్, జులై 18 ప్రభాతవార్త**
జలమండలిలో ఓటీ కంపెన్సేషన్ నిలుపుదల చేయలేదని, ఓటీ చేస్తే తప్పకుండా కంపెన్సేషన్ వస్తుందని జలమండలి కంగర్ యూనియన్ అధ్యక్షుడు మొగుళ్ల రాజిరెడ్డి స్పష్టం చేశారు. బీఆర్‌టీయూ నేత రాంబాబు యాదవ్ అసత్య ప్రచారాలు చేస్తున్నారని, దీనిని మానుకోకపోతే తీవ్ర పరిణామాలు తప్పవని ఆయన హెచ్చరించారు. గ్రేటర్ హైదరాబాద్, శివారు మున్సిపాలిటీలలో తాగు, మురుగు శుద్ధి పనులు చేసునతన్న కింది స్థాయి ఉద్యోగులు ఓటీ కంపెన్సేషన్ నిలుపుదల విషయంపై ఎవరూ ఆందోళన చెందవద్దన్నారు. సెలవు దినాల్లో ఓటీ చేసునతన్న తప్పకుండా కంపెన్సేషన్ వస్తుందన్నారు. రాంబాబు యాదవ్ అసత్య ప్రచారాలు చేస్తే తాటతీస్తాం నకిలీ కార్మిక నేత రాంబాబు యాదవ్ మోసాలపై పోలీసులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. కొంతమంది అత్యవసర విభాగం కార్మికులు 8 గంటలకు బదులుగా 12 గంటలతోపాటు సెలవు దినాలలో ఓటి పని చేస్తున్నారని, వారికీ తప్పకుండ కంపెన్సేషన్ ఇప్పించబడుతుందని, అధికారులు తిరస్కరించినా, కంగర్ యూనియన్ దృష్టికి తీసుకరావాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్మిక పక్షపాతి అని, కార్మికులకు అన్యాయం జరిగితే సహించరని గుర్తు చేసారు. ఓటీ చేస్తున్న కార్మికుల ఆరోగ్యాలను దృష్టిలో పెట్టుకొని లేబర్ యాక్ట్ ప్రకారం శాఖపరమైన ఉత్తర్వులు జలమండలి ఎండి కె.అశోక్ రెడ్డి జారీచేశారని, ఈ విషయమై ఆయనతో చేర్పించమని పేర్కొన్నారు. ఇప్పటికే జలమండలిలో క్రింది స్థాయి కార్మికులు చాలా తక్కువగా ఉన్నారని, ఉన్న కార్మికులపై పనిభారం అధికంగా పడు తుందని, కాంగార్ యూనియిన్ ఈ విషయాన్ని ముఖ్య మంత్రి దృష్టికి తీసుకుని వెళ్లడం జరిగిందని, జలమండలి కార్మికుల హక్కులను సాధించిపెట్టడంలో కాంగార్ యూనియన్ ఎల్లప్పుడు ముందుంటుందని రాజిరెడ్డి స్పష్టం చేశారు.

### బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకున్న రవిశేఖర్‌రెడ్డి



బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకున్న కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ పివి.రవిశేఖర్ రెడ్డి

**హైదరాబాద్, జులై 18 ప్రభాతవార్త**
అమ్మవారి చల్లని దీవెనలు ప్రజలందరిపై ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి రాష్ట్రం సుభిక్షంగా, కరువు కాటకాలు లేకుండా, పచ్చగా, నీటి ఎద్దడి లేకుండా సుఖ శాంతులతో ఉండాలని బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారిని కోరినట్లు రాష్ట్ర యువజన కాంగ్రెస్ మాజీ అధికార ప్రతినిధి, గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ పి.వి.రవి శేఖర్ రెడ్డి పేర్కొన్నారు. బోనాల పండుగను పునస్కరించుకొని అమ్మవారిని ప్రతి రోజు వివిధ అలంకరణలో భక్తులకు దర్శనం ఇస్తున్నారు. శుక్రవారం గాజుల అలంకరణలో ఉన్న అమ్మవారిని ఆయన దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసారు. ఆలయ కమిటీ సభ్యులు డాక్టర్ రవిశేఖర్ రెడ్డి సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమములో అమీర్‌పేట్ కాంగ్రెస్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, నాగరాజు, భరత్ కుమార్, ఆలయ కమిటీ సభ్యులు ఆకుల భూలక్ష్మి మ్రదేవి, మహేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### అల్వాల్ పోలీసు స్టేషన్‌లో మతిస్థిమితం లేని వ్యక్తి

**అల్వాల్, జూలై 18 ప్రభాతవార్త:** అల్వాల్ పోలీసు స్టేషన్ లో మతి స్థిమితం లేని వ్యక్తి ఉన్నాడు. అరవై ఏళ్ళకు పైబడిన వ్యక్తి తన కుటుంబ సభ్యులకు చెందిన సమాచారం ఇవ్వలేక పోతున్నాడు. తెల్ల రంగు షర్టు, పసుపు పంచ ధరించడం జరిగింది. ఈ వ్యక్తికి సంబంధించిన సమాచారాన్ని తమకు అందించాలని పోలీసులు కోరుతున్నారు.

## ఆపరేషన్ కగార్‌ను ఆపండి



ర్యాలీ నిర్వహిస్తున్న విప్లవ సంఘాల నేతలు

**అల్వాల్, జూలై 18 ప్రభాతవార్త:** ఆపరేషన్ కగార్‌ను తక్షణం నిలిపి వేయాలని కోరుతూ అల్వాల్ సుభాష్‌నగర్‌లో ర్యాలీ నిర్వహించారు. విప్లవ సంఘాలకు చెందిన నేతలు ప్రతినిధులు పెద్ద సంఖ్యలో కార్యక్రమంలో పాలు పంచుకున్నారు. తెలుగు రాష్ట్రాలకు చెందిన అమరులైన 19 మందిని స్మరించుకోవడం జరిగింది. సమస్యలను శాంతి యుతంగా పరిష్కరించుకోవాలని కాల్పుల విరమణను కేంద్రం ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం శాంత అధ్యక్షతన జరిగింది.

## శ్రీ అక్కన్న మాదన్న మహంకాళి ఆలయంలో లక్ష కుంకు మార్చన



**చార్మినార్, జూలై 18 ప్రభాతవార్త :** ఆషాడ మాసం బోనాల జాతర ఉత్సవాలు సందర్భంగా శుక్రవారం హరిబౌలిలోని శ్రీ అక్కన్న మాదన్న మహంకాళి ఆల యంలో లక్ష కుంకు మార్చన కార్యక్రమం జరిగింది. ఆలయ కమిటి సలహాదారులు రాందేవ్ అగర్వాల్, కుటుంబ సభ్యులు ఆలయంలో జరిగిన లక్ష కుంకు మార్చన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఫీజు బకాయిల కోసం బిసి విద్యార్థుల మహార్యాలీ



ఫీజుల బకాయిల కోసం విద్యార్థులతో కలిసి మహార్యాలీ నిర్వహిస్తున్న బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు వేముల రామకృష్ణ

**హైదరాబాద్, జులై 18 ప్రభాతవార్త**
బిసి విద్యార్థులు శుక్రవారం నగరంలో మహార్యాలీ నిర్వహించారు. ఫీజుల బకాయిలకు ప్రభుత్వం వెంటనే నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు వేముల రామకృష్ణ ఆధ్వర్యంలో విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ ఫీజుల బకాయిలు విడుదలలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందన్నారు. 16 లక్షల75 వేల విద్యార్థుల భవిత అంధకారంలోకి నెట్టబట్టారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. సంతలో సరుకుగా మారిన ఉన్నత విద్య నేడు గాలిలో దీపంగా మారిందన్నారు. 8 వేల కోట్ల ఫీజుల బకాయిలు చెల్లించకపోవడంతో ఉన్నత విద్యకు దూరమవుతున్నారని చెప్పారు. 'ఫీజులు చెల్లించాలని కాలేజీ యాజమాన్యాలు విద్యార్థులపై ఒత్తిడి చేస్తున్నారు ఫీజులు చెల్లిస్తేనే సర్టిఫికెట్లు ఇస్తామని తేల్చి చెబుతున్నారు. సర్టిఫికెట్లు సకాలంలో ఇవ్వకపోవడంతో విద్యార్థులు ఉన్నత విద్యకు దూరం అవుతున్నారు, ఉద్యోగాలు వచ్చిన కోల్పోతున్నారు, విద్యాశాఖ మంత్రి లేక విద్య పై పర్యవేక్షణ లేక విద్యావ్యవస్థ నిర్వీరమవుతున్నది'అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తక్షణమే ఫీజుల బకాయిలు చెల్లించకపోతే ఆర్ కృష్ణయ్య నేతృత్వంలో పెద్ద ఎత్తున రాష్ట్రవ్యాప్త ఆందోళనలు నిర్వహిస్తామని వేముల రామకృష్ణ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిసి విద్యార్థి సంఘం నాయకులు చంద్రశేఖర్ గౌడ్, అక్షయ్, మనీష్ ,శివకుమార్, ప్రియాంక, వాణి, సుప్రియ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ నూతన ముఖద్వారాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



ఆర్చిని ప్రారంభిస్తున్న తలసాని శ్రీనివాస్ యాదవ్ తదితరులు

**సికింద్రాబాద్, జూలై 18 ప్రభాతవార్త:**
ప్రజలు పండుగలను గొప్పగా జరుపుకోవాలని, సుఖ సంతోషాలతో జీవించాలని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆకాంక్షించారు. శుక్రవారం బన్సీలాల్ పేట డివిజన్ పద్మారావు నగర్‌లో గల హమాలీబస్తీలో ఎమ్మెల్యే సొంత నిధులతో నూతనంగా నిర్మించిన శ్రీ నల్లపోచమ్మ ఉప్పలమ్మ దేవాలయ ముఖద్వారం (ఆర్చి) ని ఆయన ప్రారంభించారు. ముందుగా బస్తీ వాసులు డప్పు చప్పుళ్లతో ఘన స్వాగతం పలికారు. బస్తీలో ని మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆర్చిని ప్రారంభించిన అనంతరం ఆలయం లోపల పర్యటించి పరిశీలించారు. అనంతరం బస్తీలోని బొడ్రాయికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోనాల శుభాకాంక్షలు తెలిపారు. బస్తీలోని ప్రజల కోరిక మేరకు బొడ్రాయి ప్రతిష్టించామని, ఆర్చిని నిర్మించామని చెప్పారు. రోడ్లు, డ్రైనేజీ సమస్యలను కూడా పూర్తి స్థాయిలో పరిష్కరించామని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం ఒక్కటే మిగిలి ఉన్నదని అది కూడా పూర్తయితే సంపూర్ణ అభివృద్ధి జరిగినట్లు అయ్యేదని చెప్పారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం కోసం నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా బస్తీలో పర్యటించి ఇక్కడి ప్రజల దీనస్థితి గమనించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం కోసం నిధులు మంజూరు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. బస్తీ వాసుల ఏకాభిప్రాయం కొరవడిన కారణంగా ఇండ్ల నిర్మాణం జరగలేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ హేమలత, పద్మారావు నగర్ ఇంచార్జి గుర్రం పవన్ కుమార్ గౌడ్, బస్తీ ప్రతినిధులు సుభాష్, యాదగిరి, కుషాల్, శ్యామ్, అంబులెన్స్ సురేష్, దుర్గ, నాయకులు మహేష్, మహేందర్ గౌడ్, కుమార్ యాదవ్, శ్రీకాంత్ రెడ్డి, ప్రేమ్ కుమార్, లక్ష్మీపతి, ముక్కా శ్రీనివాస్, అబ్బాస్ పాల్గొన్నారు.


## సంస్కృతిరత్న ధర్మారావు తెలుగు సినిమా "సమగ్ర గ్రంథం చరిత్రలో నిలిచిపోతుంది



సంస్కృతిరతన్న ధర్మారావు రచించిన 86 వసంతాల తెలుగు సినిమా"సమగ్ర గ్రంథాన్ని ఆవిష్కరించిన దృశ్యం

**చిక్కడపల్లి, జూలై 18 ప్రభాతవార్త:**
అంతర్జాతీయ తెలుగుసాంస్కృతిక సారస్వత సంఘం (ఇట్కలా) అధినేత, సంస్కృతిరత్న డా.కె ధర్మారావు అన్నారు. గురువారం అక్కల మహేశ్వర ప్రసాద్, జ్యోత్స్న, ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి డాక్టర్ కె.ధర్మారావు ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. ఇట్కలా అమెరికా అధ్యక్షులు, రిచమండ్ సీనియర్ క్రికెటర్, సాఫ్టవేరు ప్రముఖులు కల్యాణచక్రవర్తి మాట్లాడుతూ అమెరికా లోని తెలుగు రాష్ట్రాల లోని కొన్ని నగరాల ప్రాముఖ్యత తెలిపారు. తెలుగు అర్థం చేసుకునే చిన్న వారికి మరికొంత మంది పెద్దలు, విపులంగా సనాతన ధర్మం, చందమామ కథలు గురించి వివరించారు. ఎటువంటి పుస్తకాలూ తెలుగు వారికి మన భాష పట్ల వున్న మమకారాన్ని తెలియచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మారావు తాను రచించిన 86 వసంతాల తెలుగు సినిమా"సమగ్ర గ్రంథాని బహుకరించారు. కాలని తెలుగు ప్రముఖులు సురేందర్, జ్యోతి సురేందర్, రమేష్, యామిని రమేష్ హైస్కూల్ విద్యార్థి, శ్రీహిత్ సంధాన కర్త గా వ్యవహరించారు.

### 20న చాతుర్మాస్య దీక్ష ప్రారంభించనున్న ఉత్తరాది మఠం పీఠాధిపతి సత్యాత్మ తీర్థ శ్రీపాదుల



**హైదరాబాద్, జులై 18 ప్రభాతవార్త**
మధ్వ మహా సంస్థానానికి సంబంధించిన ఉత్తరాది మఠం పీఠాధిపతి సత్యాత్మ తీర్థ శ్రీపాదుల ఈనెల 20వ తేదీ నుంచి నగరంలో చాతుర్మాస్య దీక్ష ప్రారంభించనున్నారు. కాచిగూడ, లింగంపల్లిలోని ఉత్తరాది మఠంలో స్వాముల వారి చాతుర్మాస్య దీక్ష ఉంటుంది. 20వ తేదీ నుంచి సెప్టెంబర్ 7వ తేదీ వరకు ఈ చాతుర్మాస్య దీక్ష కొనసాగుతుంది. ఈ సందర్భంగా శనివారం ఉత్తరాది మఠం పీఠాధిపతి సత్యాత్మ తీర్థ శ్రీపాదుల పురః ప్రవేశం ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాచిగూడ శ్యామ్ మందిర్ నుంచి లింగంపల్లి ఉత్తరాది మఠం వరకు అత్యంత వైభవోపేతంగా స్వాగత ఊరేగింపు ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో వేలాది మంది భక్తులు, భజన మండళ్లు, యువత పాల్గొననున్నారు. శనివారం సాయంత్రం ఆరు గంటలకు కాచిగూడ శ్యామ్‌మందిర్ నుంచి స్వాగత ఊరేగింపు ప్రారంభమవుతుందని శ్రీ ఉత్తరాది మఠం నగరశాఖ పేర్కొంది.

### రోడ్డు దాటుతుండగా ఢీకొట్టిన క్రేన్ ..మహిళ మృతి

**24వ అంతస్తు నుంచి కిందపడి కార్మికుడు మృతి**

**హైదరాబాద్, జులై 18 ప్రభాతవార్త**
కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన రెండు వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరు దుర్మరణం చెందారు. రోడ్డు దాటుతున్న మహిళను క్రేన్ వెహికిల్ ఢీకొట్టడంతో ఓ మహిళ మృతిచెందగా.. టవర్‌బూమ్‌పై నుంచి జారిపడి ఓ కార్మికుడు మరణించాడు. వివరాల్లోకి వెళ్తే.. మూసాపేటకు చెందిన దాసరి లావణ్య ప్రశాంత్ నగర్‌లో హౌస్ కీపింగ్ పనిచేస్తుంది. గురువారం తెల్లవారుజామున డ్యూటీ కి వెళ్లే క్రమంలో మూసాపేట వద్ద రోడ్డు దాటుతుండగా అతివేగంగా వచ్చిన క్రేన్ వాహనం ఢీ కొట్టింది. దీంతో తీవ్ర గాయాలైన లావణ్య.. గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూసింది. మరోవైపు మధ్యప్రదేశ్‌లోని గోపరి గ్రామానికి చెందిన యువరాజ్ పటేల్ (22) కూకట్‌పల్లిలోని హానర్ హోమ్స్‌లో టవర్ బూమ్ ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. గురువారం రాత్రి మిషన్ ఆపరేట్ చేస్తుండగా ప్రమాదవశాత్తు 24వ అంతస్తు నుంచి కిందపడ్డాడు. ఈ ప్రమాదంలో యువరాజ్ పటేల్ అక్కడికక్కడే మరణించాడు. ఘటనాస్థలిని పరిశీలించిన పోలీసులు.. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ గిరిశ్ కుమార్ తెలిపారు.

## గ్రామర్లి సాఫ్ట్‌వేర్ పై విద్యార్థులకు అవగాహన సదస్సు



**అత్తాపూర్ జూలై18, ప్రభాతవార్త :**
ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం నాలెడ్జ్ మేనేజ్మెంట్ సెంటర్ మరియు వ్యవసాయ కళాశాల, రాజేంద్రనగర్ సంయుక్తంగా గ్రామర్లి సాఫ్ట్‌వేర్ పై అవగాహన సదస్సు ను శుక్రవారం వ్యవసాయ కళాశాల లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డీన్ ఆఫ్ పిజి స్టడీస్ డాక్టర్ కే.బి ఈశ్వరి, హాజరై ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం గురించి వివరించారు. డాక్టర్ ఎం. గోవర్ధన్ అసోసియేట్ కాలేజ్ ఆఫ్ అగ్రికల్చర్ రాజేంద్రనగర్ విశిష్ట అతిథిగా పాల్గొని వారి యొక్క పరిశోధన అనుభవాలను ఈ సందర్భంగా తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి పీజీ, పీహెచ్డీ, విద్యార్థులు, ఫ్యాకల్టీ సైంటిస్టులతో పాటు ఇతర అధ్యాపకులు దాదాపు 200 కి పైగా పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం చేశారు. ఈ కార్యక్రమ నిర్వాహకులు డాక్టర్ జే. వివేకవర్ధన్ యూనివర్సిటీ లైబ్రేరియన్ మరియు డాక్టర్ ఎన్.పీ. రవికుమార్ అసిస్టెంట్ ప్రొఫెసర్. రిసోర్స్ పర్సన్ గా బినోయ్ హలామ్ వ్యవహరించి గ్రామర్లీ సాఫ్టువేర్ యొక్క ఉపయోగాలు మరియు సందేహాలను నివృత్తి చేశారు.

## బంగారు పోచమ్మ దేవాలయానికి కుర్చీలు, టేబుల్స్ అందజేత



**అత్తాపూర్ జూలై18, ప్రభాతవార్త :**
ప్రేమావతి పేట్ గ్రామలోని శ్రీ శ్రీ శ్రీ బంగారు పోచమ్మ దేవాలయానికి రాజేంద్రనగర్ వాస్తవ్యులు మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ కోశాధికారి మంగలారం శ్రీనివాస్ సోంత నిధులతో అమ్మ వారి ఆలయంకు 10 కుర్చీలు 2టేబుల్స్ బహుకరించారు. ఈ సందర్భంగా దాత శ్రీనివాస్ పలువురు సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో జయంతి ఉత్సవాల వ్యవస్థాపకులు పోయిల జీవన్ దాస్ , ఆలయ కమిటీ అధ్యక్షులు గోల్కొండ రాజు కుమార్ మరియు ప్రధాన కార్యదర్శి శ్రీ ఎడ్లకాడి సూర్యం ఆలాయం కార్యవర్గం సభ్యులు లేవిరాజ్, ఎడ్లకాడి చంద్రశేకర్, గోల్కొండ ఉపేందర్, బి.ఆర్. సుమన్, కవ్వగూడెం గౌతమ్, జనార్దన్, గోల్కొండ నాని, గడ్డం సత్తయ్య కు కుర్చీలు టేబుల్స్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి శాకంబరి అలంకరణ మహోత్సవం

**పేట్ బషీరాబాద్, జూలై 18, ప్రభాతవార్త**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 డివిజన్ జీడిమెట్ల గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర శివ వీరాంజనేయ ఆలయంలో అమ్మవారి శాకంబరి అలంకరణ మహోత్సవం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి డి.సి.సి ఉపాధ్యక్షులు దమ్మని శ్రవణ్ కుమార్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. అనంతరం ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవనం గడపాలని అమ్మవారిని కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బి మల్లారెడ్డి, ఎస్ శ్యామ్ రావు, వి అశోక్ గౌడ్ కే సంతోష్ కుమార్, కె శేఖర్ చారి. శ్రీనివాస్ పాల్గొన్నారు.



నగరంలో జరిగిన హై లైఫ్ ఫ్యాషన్ షోలో పాల్గొన్న మోడల్స్

## కురిసిన వాన మురిసిన రైతులు


వానలో తడుస్తూ పూజలు నిర్వహిస్తున్న రైతులు

**నవాబుపేట జూలై 18,ప్రభాతవార్త :** ఖరీఫ్ పంటలు ఎండుముఖం పడుతున్న తరుణంలో అన్నదాతలు ఆందోళనకు గురయ్యారు. ఈ నేపథ్యంలో వరుణ కరుణకోసం ఆకాశం వైపు ఆశగా చూశారు. వానలు కురువలేదు. లాభం లేదనుకుని వరద పాశం కార్యక్రమాలు, ప్రత్యేక పూజలు కార్యక్రమాలను నిర్వహించారు. ఎట్టకేలకు వరుణదేవుడు కురుణించి శుక్రవారం మండలంలో కుండపోతగా వాన కురిపించడాని రైతులు మురిసిపోయారు. శుక్రవారం ఎల్లకొండ శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న సమయంలోనే వాన కుండపోతగా కురువడం దైవ సంకల్పమని గ్రామస్తులు వానలో తడుస్తూ పూజలు కొనసాగించి భక్తిని చాటుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎల్లకొండ పరిసర గ్రామాల్లోనే కుండపోతగా కురువడం పూజాఫలమని వారు భావిస్తున్నారు. ఆయా గ్రామాల రైతులు సహితం ఊపిరి పీల్చుకున్నారు. పంటలపై ఆశలు పెంచుకున్నారు.

## ప్రజారోగ్య పరిరక్షణే ప్రభుత్వ ధ్యేయం


లబ్దిదారునికి చెక్కును అందజేస్తున్న మార్కెట్ కమిటి డైరెక్టర్ తాళ్ళరవిందర్

**ఆమనగల్లు, జూలై18, ప్రభాతవార్త:** పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ప్రజలఆరోగ్య పరిరక్షణకు కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తుందని ఆమనగల్లు మార్కెట్‌యార్డు డైరెక్టర్ తాళ్ళ రవిందర్, మాజీ ఉపసర్పంచ్ దుర్గయ్య పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులు బలోపేతం ద్వారా పేదలకు మెరుగైన వైద్యం అందించాలనే ఆశయంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వైద్యరంగానికి బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించినట్లు వారు తెలిపారు. ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని సంకటోనిపల్లి గ్రామానికి చెందిన వసంత భవనేష్ అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ నగరంలోని కామినేని హాస్పిటల్‌లో వ్యక్తిగత ఖర్చులతో చికిత్స పొందారు. ఈమేరకు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్న వసంత భవనేష్ తాళ్ళ రవిందర్ ద్వారా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో ప్రభుత్వానికి ఆర్థిక సహాయం అభ్యర్థించారు. ఈమేరకు సానుకూలంగా స్పందించిన ప్రభుత్వంఆపన్నహస్తం కింద రూ. 48వేల రూపాయలు మంజూరు చేసింది. ఈమేరకు చెక్కును తాళ్ళ రవిందర్ శుక్రవారం లబ్దిదారునికి అందజేశారు. గంగెట్టి శేఖర్, కమఠంశ తదితరులు ఉన్నారు. అలాగే కడ్తాల, తలకొండపల్లి, ఆమనగల్లు మండలాలకు చెందిన పలువురు బాధితులకు ప్రభుత్వం మంజూరు చేసిన సీఎం రిలీఫ్ చెక్కులను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తన నివాసంలో లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో గుర్రం కేశవులు, రామకృష్ణ, పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## కళ్యాణలక్ష్మీ పథకం వరంలాంటిది



**పూడూరు,జూలై18,ప్రభాతవార్త:** పేదలకు కళ్యాణలక్ష్మీ పథకం వరంలాంటిదని తహశీల్దారు భరత్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం పూడూరు తహశీల్దారు కార్యాలయంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 8మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మీ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళ్యాణలక్ష్మీ పథకం ద్వారా వధువు తరపు తల్లిదండ్రులకు కొంతమేర ఆర్థిక భారం తగ్గుతుందన్నారు. పిల్లలకు సరియైన వయస్సులోనే వివాహాలు చేయాలని మనర్‌లకు వివాహాలు చేస్తే చట్టరిత్యా నేరం అవుతుందని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలను ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్‌పార్టీ ఉపాధ్యక్షులు పట్లోళ్ల రఘునాథ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు సురేందర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ సేవలలో తిరుపతిరెడ్డికి అవార్డు


**ఆమనగల్లు, జూలై18, ప్రభాతవార్త:**



ఆమనగల్లు ప్రభుత్వ ఆసుపత్రిలో ఎంపీహెచ్‌ఈఓగా ఉద్యోగ సేవలందిస్తున్నతిరుపతి రెడ్డికి ప్రభుత్వం ప్రత్యేకఅవార్డు ప్రకటించింది. అవార్డు ప్రధాన క్రింద మెమెంటో, ప్రశంసపత్రం అందజేసి శాలువాతో సత్కరించింది.
ప్రపంచ జనాభా దినోత్సవం పురస్కరించుకొని జిల్లా ఆరోగ్యశాఖ ఉత్తమ సేవలందించిన ఉద్యోగులను ఎంపిక చేసి అవార్డులు ప్రధానం చేసింది. హైదరాబాద్ నగరంలోని కామినేని హాస్పిటల్ ఆడిటోరియంలో జరిగిన అవార్డుల ప్రధానోత్సవంలో జిల్లావైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు, ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గీత, జిల్లా ప్రోగ్రాం అధికారుల చేతుల మీదుగా తిరుపతిరెడ్డి మెమెంటో, ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ఉద్యోగ నిర్వహణలో సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని చెప్పారు. ప్రభుత్వ ఆశయాల సాధనకు కట్టుబడి విధి నిర్వహణలో కొనసాగిస్తామని ఆయన వెళ్ళడించారు.

## బస్సు రావడం లేదని విద్యార్థుల ధర్నా....

**ధారూరు, జులై18, ప్రభాతవార్త:**



కళాశాలకువెళ్లడానికిసరైన సమయానికి బస్సు రావడం లేదని విద్యార్థులు బస్సు అడ్డుకొని, ఏబీవీపీ ఆధ్వర్యంలో ధర్నా చేశారు.
ఈసంఘటన ధారూర్ మండల పరిధిలోని తరిగోపుల గ్రామంలో శుక్రవారం జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. నాగారం, తరిగోపుల, మైలారం, కుమ్మరిపల్లి ,తదితర గ్రామాల నుంచి వందలాది మంది విద్యార్థులు చదువుకోవడానికి వికారాబాద్ వెళ్తుంటారు. బస్సులు సమయానికి రావడంలేదని, వచ్చినా అందులో సీట్లు దొరకవు, నిలబడడానికి కూడా చోటుండదని విద్యార్థులు ఆరోపించారు. ఆర్టీసీ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్న పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. దీంతో బస్సుల ను అడ్డుకొని ధర్నా చెయ్యడంతో కొంతసేపు గందరగోళం ఏర్పడింది. సమాచారం అందుకున్న ధారూర్ ఎస్సై అనిత సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకున్నారు. డిపో మేనేజర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు చెప్పారు. ధర్నా సమయంలో సుమారు 50 మంది వరకు ఉన్నారని అన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో
# డుమ్మా కొట్టిన ఉపాధ్యాయులు..


-కుమ్మెర ప్రభుత్వ పాఠశాల అవరణలో నీటితో నిండిన దృశ్యం

**చేవెళ్ల, జూలై 18, ప్రభాతవార్త:**
కుమ్మెరప్రాథమిక పాఠశాలలోనిఉపాధ్యాయులందరు డుమ్మా కోట్టారు. శుక్రవారం కుమ్మెరప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు డుమ్మాకోట్టడంతో పాఠశాల తలుపులు కూడ తెరువలేదు. పాఠశాలకు ఉపాధ్యాయులు రాకపోవడంతో విద్యార్దులు వర్షంలో తడిచారు. వర్షం పడుతుండటంతో ఉపాధ్యాయుల లేకపోవడంతో విద్యార్దులు మొత్తం వర్షంలో అడుకున్నారు. పాఠశాల ప్రాంగణంలో పూర్తిగా నీరు నిలిచి

### వర్షంలో తడిసిన ప్రాథమిక పాఠశాల విద్యార్థులు

పోవడంతో విద్యార్దులు అ నీటిలో మునిగి స్నానాలు చేశారు. వర్షం నీరు చేరడంతో విద్యార్దులకు ఇంటికి వెళ్లెందుకు కూడ రాకపోవడంతో విద్యార్థులపాఠశాలలోనే ఉండి పోయారు. పాఠశాలకు వెళ్లిన విద్యార్దులు సాయంత్రమైన రాకపోవడంతో తల్లిదండ్రులు పాఠశాలకు వెళ్లి చూడగా పాఠశాలో ఉపాద్యాయులు లేరు.



విద్యార్థులుపూర్తిగా తడిసిన బట్టలతో పాఠశాలఅవరణలోచేరిననీటిలో అడు కోవడందర్శనమిచ్చింది. పాఠశాలలలో పూర్తిగా నీరునిలిచి పోవడంతో విద్యార్దుల తల్లిదండ్రులు విద్యార్దులను దాటించు కుని ఇంటికి తీసుకువెళ్లారు.
పాఠశాలకు విద్యార్దులు డుమ్మా కొట్టడంజరుగుతుంది కాని కుమ్మెం ప్రాథమిక పాఠశాలలో మాత్రం ఉపాధ్యాయులు డుమ్మాకోట్టడంతో విద్యార్థులు రోడ్డుమీద అడుకుంటున్నారు. పాఠశాలకు డుమ్మాకోట్టిన ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# అన్నగా అండగా ఉంటా..



ఫొటోరైటప్: యువజన నేతలతో ఎమ్మెల్యే

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, జూలై 18, ప్రభాతవార్త :**
యువతకు అండగా ఉంటూ పెద్దన్న పాత్ర పోషిస్తానని తాండూరు ఎమ్మెల్యే బీ.మనోహర్‌రెడ్డి భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీకి యువత గుండెకాయ వంటి వారని కొనియాడారు. బషీరాబాద్ మండలం కొర్వీచెడ్‌లో 'యువతతో ముఖాముఖి'లో పాల్గొని వారితో ఇష్టాగోష్టి నిర్వహించారు. యువత, కార్యకర్తల త్యాగాల గురించి తనకు తెలుసున్నారు. తన 30 ఏండ్ల రాజకీయ చరిత్రలో ఎన్నో ఆటుపోట్లు చవిచూశానని తెలిపారు.
గతంలో యువతను కేవలం జెండాలు మోసేందుకే వాడుకున్నారని అసంతృప్తి వ్యక్తం చేశారు. తాను ఎమ్మెల్యేగా గెలుపొందిన తర్వాత యువతకు అవకాశాలు కల్పించే దిశగా అడుగులు వేస్తున్నానని చెప్పారు. యువతకు పెద్దన్నలా వ్యవహరిస్తూ వారి అభ్యున్నతికి పాటు పడతానని హామీ ఇచ్చారు. యువత డ్రగ్స్, గంజాయి, మద్యానికి బానిసలు కావద్దని సూచించారు. యువతపై ఎన్నో కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నాయని గుర్తు చేశారు. చెడు వ్యసనాలకు దూరం కావాలని హితవు పలికారు. కాలానుగుణంగా అందరికీ అవకాశాలు వస్తాయని, నమ్మకంగా పని చేయాలని కోరారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

### ఎంపి డికె అరుణమ్మకు
## శుభాకాంక్షలు తెలియజేసిన బిజెపి నాయకులు



**కేశంపేట జూలై 18 ప్రభాతవార్త :**
పాలమూరు పార్లమెంట్ సభ్యురాలు, భారతీయ జనతా పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణమ్మకు తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన శుభ సందర్భంగా అరుణమ్మను శుక్రవారం పాలమూరులోని ఆమెస్వగృహంలో కలిసి శుభాకాంక్షలు తెలిపిన కేశంపేట మండలానికి చెందిన బిజెపి నాయకులు, భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు పసుల నరసింహ యాదవ్, రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు కంచుకోట మహేష్, రంగారెడ్డి జిల్లా సాంస్కృతిక శాఖ కో కన్వీనర్ కర్రెడ్ల నరేందర్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు కల్వకోలు తిరుపతి, కేశంపేట మండల బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా పోచమ్మ బోనాలు

**జిల్లేడుచౌదరిగూడెం, జులై, 18, (ప్రభాతవార్త:**



జిల్లెడు చౌదరిగూడ మండలంలోని తుమ్మలపల్లి గ్రామంలో శుక్రవారం పోచమ్మ బోనాలవండుగను ఘనంగజరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలు ఇళ్ల ముందు కల్లంపుజల్లుకుని ముగ్గులు వేసుకున్నారు. పిండి వంటలు చేసుకుని కుటింబీకులతో కలిసి బోజనాలు చేశారు. సాయంత్రం అమ్మవారికి బోనాలతో మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. గ్రామ ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలనిఅమ్మవారిని గ్రామపెద్దలుమొక్కుకున్నారు. గ్రామస్తులు పాల్గొన్నారు.

## అసంపూర్తి కళాశాల భవనం నిర్మించండి

**ఆమనగల్లు, జూలై18, ప్రభాతవార్త:** ఆమనగల్లు పట్టణంలో అసంపూర్తిగా నిలిచిపోయిన ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేసి విద్యార్థుల కష్టాలను తీర్చాలని ఎస్‌ఎఫ్‌ఐ భారత విద్యార్థి ఫెడరేషన్ కల్వకుర్తి శాసనసభ్యుడు కసిరెడ్డి నారాయణరెడ్డిని కోరారు. జిల్లా కార్యదర్శిశంకర్, డివైఎఫ్‌ఐజిల్లాఉపాధ్యక్షులు శివశంకర్, జిల్లా ఉపాధ్యక్షులు మస్కుచరణ్, జిల్లా ఉపాధ్యక్షులు గుండె శివ, డివిజన్ కార్యదర్శి శివల బృందంశుక్రవారంఎమ్మెల్యే నివాసంలో ఆయనను కలుసుకుని వినతిపత్రం అందజేశారు. ఈసంధర్భంగావారు ప్రభుత్వ జూనియంర్ కళాశాలసొంతభవనం లేకపోవడంతో విద్యార్థులు ఎదుర్కుంటున్న ఇబ్బందులను వివరించారు. ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకుని అసంపూర్తిగా నిలిచిపోయిన భవన నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేసి విద్యార్థుల కష్టాలను తీర్చాలని కోరారు. అందుకు ఎమ్మెల్యే మాట్లాడుతూ కళాశాల భవనం పూర్తి చేసేందుకు దానికి ఎదురవుతున్న సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయామని తెలిపినట్లు వారు వివరించారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ కార్యకర్తలు బఉన్నారు.

## దుద్యాల్ లో ఘనంగా బోనమ్మకు బోనాలు...



**దుద్యాల్, జులై18, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో శుక్రవారం ఆషాడమాసాన్ని పురస్కరించుకొని గ్రామదేవత అయిన బోనమ్మకు మహిళలుసాంప్రదాయ వస్త్రాదరణలోముస్తాబైఅమ్మవారికి బోనాలు సమర్పించారు. బెల్లంతోచేసినఅన్నాన్నికుండలో ఉంచి సున్నం, పసుపు, కుంకుమ, వేపకొమ్మలతోఅలంకరించి ఆటపాటలతో డప్పుల చప్పుల్లతో గ్రామ వీధులగుండా బయలుదేరి అమ్మవారి చెంతకు చేరుకొని మొక్కులు సమర్పించారు. మహిళలు, యువతులు సాంప్రదాయంఉట్టిపడేలాబోనాలపండుగజరుపున్నారు. సకాలంలోవర్షాలు కురవాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని కోరుతూఅమ్మవారికి తమమొక్కుల ు తీర్చుకున్నారు. గ్రామపెద్దలు, మహిళలు, యువతులు, చిన్నారులు, గ్రామప్రజలుపెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రోడ్డుపై బైఠాయించి ధర్నా చేసిన రైతులు



**కేశంపేట జూలై 18 ప్రభాతవార్త :**
కేశంపేటమండలకేంద్రంలోని రైతులు, శ్రీనివాస ట్రేడర్స్ సీడ్స్ అండ్ పెస్టిసైడ్‌షాప్‌యజమానులు అధికధరలకు మందులను విక్రయిస్తున్నారని అడిగేందుకు వెళ్లిన రైతులను అసభ్య పదజాలంతో దూషిస్తున్నారని. రోడ్డుపై బైఠాయించి ధర్నా చేసిన రైతులు. అధిక ధరలకుసీడ్స్, పెస్టిసైడ్లు, పిచికారి మందులు విక్రయిస్తున్న. శ్రీనివాస ట్రేడర్స్. నాగలి సీడ్స్ అండ్ పెస్టిసైడ్ షాప్ యజమానిపై రైతులు తీవ్రమైన ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం రైతుల బృందం షాప్‌కు వెళ్లి, న్యాయమైన ధరలకు మందులు ఎందుకు ఇవ్వడం లేదనిప్రశ్నించగా, నిర్వాహకుడుఅసభ్యకర పదజాలంతో రైతులను దూషించాడని రైతులు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. ఈ ఘటనపై స్పందించిన రైతులు, షాప్ యజమానిపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు వెల్లడించారు. రైతులపై అసభ్యకరపదజాలంతో ఉద్దేశపూర్వకంగా రైతుల మనోభావాలను దెబ్బతీయడంద్వారాశాంతి భంగానికి కారణమయ్యే విధానానికి దారితీస్తుందని అన్నారు, ధరలపై ప్రభుత్వం అమలు చేసే నిబంధనలప్రకారం, విక్రయించాలి, ధరలకంటే అధికంగా వసూలుచేస్తేఉన్నతఅధికారులకుఫిర్యాదుచేస్తామని హెచ్చరించినట్లు రైతులుతెలిపారు. వ్యవసాయ అధికారిని శిరీష ఇలాంటి దుచ్చెరెలకుపాల్పడితేషాపులలైసెన్స్ రద్దుచేయిస్తామని వాచ్చరించినట్లు ఆమె తెలిపారు. అనంతరం అక్కడికి వచ్చిన పోలీస్ సిబ్బంది రైతులకు సర్ది చెప్పి కవి ధర్నాను విరమింప చేశారు.

# సిఐటియూ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 18, ప్రభాతవార్త:** జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన కార్మికులకు గత మూడు నెలల నుండి పెండింగ్‌లో బిల్లులు వెంటనే చెల్లించాలని జిల్లా సీఐటీయూ కమిటీ ఆధ్వర్యంలోకలెక్టర్‌కార్యాలయంముందు శుక్రవారం ధర్నా నిర్వహించారు.



పెండింగ్‌లో ఉన్న 3 నెలల జీతాలతో పాటు బిల్లులు వెంటనే చెల్లించాలని కోరుతూ జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా చేస్తున్న దృశ్యం.

యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు భాగ్య అధ్యక్షతన జరిగిన ధర్నా కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ సీఐటీయూ రాష్ట్ర కోశాధికారి ఉన్నికృష్ణన్ పాల్గొని మాట్లాడుతూ ప్రతినెల బిల్లులు ఇవ్వకుండా పిల్లలకు అన్నం ఏలా పెడతారని, గుడ్లు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. మధ్యాహ్న భోజన కార్మికులు అప్పులు చేసి ఈ పథకాన్ని నడుపుతున్నారని అన్నారు. ఇకనైనా ప్రభుత్వం వారికి చెల్లించాల్సిన జీతం మూడు నెలల బిల్లులు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫేస్టోలో చెప్పిన విధంగా 18 వేల జీతం ఇస్తామని ఇప్పటివరకు కార్మికులకు జీతం పెంచలేదని అన్నారు. కార్మికులకు వంట చేయడానికి గిన్నెలు, వంటపాత్రలు, వంట గది ఏర్పాటుచేయాలని, ఉచితంగానేగ్యాస్ పరఫరా చేయాలని, ఇన్సూరెన్స్, ఈఎస్ఐ, పీఎఫ్ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎన్. శ్రీనివాస్, కార్మిక సంఘం జిల్లా నాయకురాలు పద్మ, విజయలక్ష్మితో పాటు పలువురు మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా విరాళం అందజేయాలి

-ఎన్కేపల్లి మాజీ ఎంపిటిసి వనం మాధవి లక్ష్మీకాంత్‌రెడ్డి పిలుపు


అంజనేయ స్వామిదేవాలయం నిర్మాణంకు రెండు లక్షల రూపాయలను విరాళంగా అందజేస్తున్న ఎన్కేపల్లి మాజీ ఎంపిటిసి వనం మాధవి లక్ష్మీకాంత్‌రెడ్డి

**చేవెళ్ల, జూలై18, ప్రభాతవార్త:**
గ్రామాలల్లోని దేవాలయాల నిర్మాణానికి ప్రతి ఒక్కరు తమకు తోచినంత విరాళం అందజేయాలని ఎన్కేపల్లి మాజీ ఎంపిటిసి వనం మాధవి లక్ష్మీకాంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం చేవెళ్ల మండలం దేవరంపల్లి గ్రామంలోని అంజనేయ స్వామి దేవాలయం నిర్మాణంకు ఎన్కేపల్లి గ్రామానికి చేందిన వనం లక్ష్మీకాంత్‌రెడ్డి రెండు లక్షల రూపాయలను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎన్కేపల్లి ఎంపిటిసి వనం మాధవి లక్ష్మీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ దేవాయాలని నిర్మాణంకు తమ తమ వంతు సహయం అందజేస్తామన్నారు. ప్రతి ఒక్కరు తమకు తోచినంతగా విరాళంగా అందజేసేందుకు ముందుకు రావాలన్నారు. యువత దైవ కార్యక్రమాల్లో పాలుపంచుకోవాలన్నారు. యువనాయకుడు వనం లక్ష్మీకాంత్‌రెడ్డి, దేవరంపల్లి మాజీ సర్పంచ్‌నరహరిరెడ్డి, మాణిక్యరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ మల్లేష్, ఎ.రవీందర్‌రెడ్డి, హన్మంత్‌రెడ్డి, మల్లారెడ్డి, రఘుపతిరెడ్డి, రాజు, నరేందర్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, ముకుంద్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, అంనంద్‌చారి, అనంతరెడ్డి, బాల్‌రెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

## శివాలయంలో ముగిసిన జయంతి ఉత్సవాలు

**పూడూరు, జూలై 18, ప్రభాతవార్త :** పూడూరు మండల పరిధిలోని కడ్మూరు గ్రామ శివాలయంలోవానదేవుడి రాకకోసం గత మూడు రోజులుగా జయంతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం చివరి రోజు ముగింపు సందర్భంగా ఆలయం ఆవరణలో ఏర్పాటు చేసిన భజన కార్యక్రమంలో గ్రామానికి చెందిన భక్తులు భారీ ఎత్తున పాల్గొని శ్రీ చిరుతల రామాయణం, శ్రీ రాకంచెర్ల వెంకట దాసులవారి సంకీర్తనలను ఆలాపించారు. ఈ సందర్భంగా చిన్న, పెద్ద తేడా లేకుండా భజన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు నృత్యాలు చేశారు. అనంతరం ఆలయంనుండి గ్రామ శివారులో ఉన్న హనుమాన్ మందిరానికి భజనలు చేస్తూ, దండకాలు వేస్తూ, కొబ్బరికాయలు కొడుతూ భారీ ఎత్తున ర్యాలీగా వెళ్లి బొడ్రాయికి అభిషేకం చేసిన అనంతరం వరద పాయసాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కడ్మూరు, మిట్టకంకల్ గ్రామాలనుండి భక్తులు భారీసంఖ్యలో పాల్గొనగా, ఆలయ నిర్వాహకులు తీర్థప్రసాదాలు అందజేశారు.

## హనుమాన్ టెంపుల్ వద్ద మంచినీటి వసతి

**యాలాల, జూలై 18, ప్రభాతవార్త :** తాండూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో యాలాల మండలం రసూల్‌పుర అభయాంజనేయ స్వామి ఆలయంలో మంచినీటి ట్యాంకును విరాళంగా అందజేశారు. నిత్యం భక్తులు ఎదుర్కొంటున్న సమస్యను దృష్టిలో ఉంచుకుని ట్యాంకును అందజేశామని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు శరణబసప్ప తెలిపారు. శని, మంగళవారాల్లో వేల సంఖ్యలో భక్తులు వస్తుంటారని, పట్టణానికి దూరంగా ఉన్నందున వారి దాహార్తిని తీర్చేందుకు ఉపయోగపడుతుందని అన్నారు. సమాజంలో చిన్న చిన్న వసతుల కల్పనకు లయన్స్ సహాయం అందజేస్తుందని వారు వివరించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి నటరాజ్, ప్రతినిధులు సల్లా దామోదర్, ఓం ప్రకాష్ సోమానీ, కట్కం వీరేందర్, పసారం బస్వరాజ్, జయంత్ పాల్గొన్నారు.

## రైతులందరూ పేర్లను నమోదు చేసుకోవాలి

**ఆమనగల్లు, జూలై18, ప్రభాతవార్త:** రైతు ప్రయోజనాల కోసం ప్రభుత్వం ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు ప్రక్రియను ప్రారంభించిందని ఆమనగల్లు డివిజన్ వ్యవసాయ సంచాలకులు శోభారాణి అన్నారు. ప్రతిరైతు తమ పేర్లను విధిగా నమోదు చేసుకుని ప్రభుత్వానికి సహకరించాలని ఆమె కోరారు. ఆమనగల్లు మున్సిపాలిటి పరిధిలోని జంగారెడ్డిపల్లి గ్రామంలో మండల వ్యవసాయాధికారి శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం మొదలైన ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు ప్రక్రియను శుక్రవారం ఆమె సందర్శించారు. అక్కడ ఉన్న రైతులతో మాట్లాడి పలు విషయాలను నివృత్తి చేశారు. రైతుల పేర్ల నమోదులో ప్రతిరైతు పాలుపంచుకోవాలని సూచించారు. ఈమేరకు అధికారులతో మాట్లాడారు. రిజిస్ట్రీ తీరు గురించి ఏఓ శ్రీనివాస్‌గౌడ్ ఏడిఓ శోభారాణికి వివరించారు. అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఏఈఓలు గాయత్రి తదితరులు ఉన్నారు.

## ఆలయ నిర్మాణానికి విరాళం

**కేశంపేటజూలై18 ప్రభాతవార్త :** కేశంపేట మండలంలోని లింగంధన గ్రామంలో



నూతనంగా నిర్మిస్తున్న పోశమ్మ తల్లి ఆలయంనిర్మాణానికి లింగంధన గ్రామస్థుల కోరిక మేరకు 1,02,116 ఒకలక్ష రెండువేలనూటవదహారు రూపాయలవిరాళాన్ని లింగంధనగ్రామనస్తులకు లింగంధనమాజీ సర్పంచ్ ఎడమ రాంరెడ్డి అందజేశారు. పోచమ్మతల్లి అమ్మవారి ఆలయనిర్మాణానికి పెద్ద మొత్తంలో డబ్బులు బహుకరించిన రామ్ రెడ్డికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామస్తులు కావాలి గుమ్మడయ్య. నాగిళ్ళ చిన్న రామస్వామి. ఎన్.పెద్ద=కృష్ణయ్య. ఎన్.జంగయ్య. ఎన్. కృష్ణ. ఎన్. సురేందర్. ఎన్. భాస్కర్. ఎన్. బాలస్వామి. ఎన్. ఇస్తరి. ఎన్. బాలయ్య. ఎన్. చంద్రయ్య. ఎన్. బాబు. ఎన్. నరసింహ. ఎన్. చెన్నయ్య. ఎన్ శ్రీశైలం. పంది శ్రీనివాస్ రెడ్డి. కె. సత్యనారాయణ రెడ్డి. నాగిళ్ళ విష్ణు. నెల్లికంటి అంజయ్య. ఎన్. ఇస్తారి. పాల్గొన్నారు.

## అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం

**కేశంపేట జూలై 18 ప్రబాతవార్త :**
నేషనల్ పంచాయతీ అవార్డు కొరకు ప్రతిపాదనలు తయారు చేయుటకు శుక్రవారం కేశంపేట మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశం మందిరంలో మండల పరిధిలోని అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించినట్లు ఎంపీడీవో కిష్టయ్య తెలిపారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్ అడ్వాన్స్మెంట్ ఇండెక్స్ 2023, 24 కు సంబంధించి పంచాయతీరాజ్, అంగన్వాడి, ఇందిరా క్రాంతి పథకం, ఆరోగ్యశాఖ, విద్యాశాఖ, రక్షణ శాఖ, పౌరసరఫరాల శాఖ, వ్యవసాయ శాఖ, మంచినీటి సరఫరా శాఖ లకు సంబంధించిన అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి ఆయా శాఖల కు సంబంధించిన సమాచారము ఇవ్వాలని ఎంపీడీవో కిష్టయ్య తెలిపారు. ఈ కార్యక్రమానికి తహసిల్దార్ ఆజం అలీ వ్యవసాయ అధికారిని శిరీష, పంచాయతీ రాజ్ ఏ ఈ నర్సింగ్ రావు, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఈ ప్రదీప్, ఏ ఎస్ ఐ శ్రీనివాస్, మెడికల్ ఆఫీసర్ నరసింహారెడ్డి, ఏపీవో అజీజ్, ఏపీఎం భగవంతు, ఎలక్ట్రిషన్ ఎఈ ఐసిడిఎస్ సూపర్వైజర్లు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## రోడ్డు మరమ్మత్తుల పనుల పూర్తి


రోడ్డు మరమ్మత్తు పనులను చేయిస్తున్న మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈగ శ్వేత రాజు ముదిరాజు

**కీసర, జులై18, ప్రభాతవార్త:** దమ్మాయిగూడ మున్సిపల్ రాజీవ్‌గృహకల్ప కాలనీలో ఈ నెల 27వ తేదీన బోనాల పండుగను దృష్టిలో పెట్టుకుని సీసీ రోడ్డును వేయించినట్లు మేడ్చల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈగ శ్వేత రాజు ముదిరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఈమే మాట్లాడుతూ కాలనీలో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోయి సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తానని అన్నారు. మున్సిపల్ నిధులు 4 లక్షలతో రోడ్డు మరమ్మత్తు పనులు చేయడం జరిగిందన్నారు. కాలనీలలో వివిధ అభివృద్ధి పనులకు ప్రజలు సహకరించాలని కోరారు. రోడ్డు మరమ్మత్తు పనుల విషయంలో మున్సిపల్ కమీషనర్ సహకారం మరువలేనిదని అన్నారు. ఈ సందర్భంగా కమీషనర్‌కి కాలనీ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. నాయకులు డప్పు రమేష్‌పాల్గొన్నారు.